నమస్తే తెలంగాణ
ఖమ్మం
5 | ఖమ్మం, సోమవారం 2 సెప్టెంబర్ 2024 | KHAMMAM


కూసుమంచి : 30 అడుగులు దాటి ప్రవహిస్తున్న పాలేరు

## వరద బాధితులను ఆదుకోవాలి : వద్దిరాజు

ఖమ్మం, సెప్టెంబర్ 1 : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో వరద తీవ్రత ఎక్కువగా ఉన్నందున తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వరదలతో నలుగురు మృతిచెందడంపై ఆయన విచారణ వ్యక్తం చేశారు. నగరంలో వందలాది ఇండ్లు వరద ముంపునకు గురయ్యాయని, వరదల్లో చిక్కుకున్న తొమ్మిది మందిని వెంటనే ఆదుకోవాలని ఢిల్లీలోని రక్షణ శాఖ అధికారులను కోరినట్లు వద్దిరాజు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన రక్షణ శాఖ.. విశాఖపట్నంలోని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నౌకాదళ హెలికాప్టర్లు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేయనున్నట్లు సమాచారం. కాగా.. నిరాశ్రయులైన వారికి షెల్టర్లు ఏర్పాటు చేయాలని, ఆహారం, తాగునీరు అందించాలని, దెబ్బతిన్న రైల్వే ట్రాక్, రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి రవాణా వ్యవస్థను పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ రవిచంద్ర కోరారు.

ఖమ్మంలో నీటమునిగిన లకారం ప్రాంతంలోని పరిసరాలు



# జలప్రళయం

## ఖమ్మంలో మహోగ్రంగా మున్నేరు.. ప్రళయంగా పరీవాహకాలు

- కుంభవృష్టితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలం
- ఊళ్లు, కాలనీలను రాత్రికి రాత్రే ముంచెత్తిన వరదలు
- ఎక్కడికక్కడ నిలిచిన రాకపోకలు.. స్తంభించిన జనజీవనం
- ఖమ్మం–సూర్యాపేట మార్గంలో రాకపోకలు బంద్
- హైదరాబాద్, సహా పలు రూట్లలో సర్వీసులు రద్దుచేసిన ఆర్టీసీ
- ఆకేరు వరద ఉధృతికి పూర్తిగా మునిగిన రాకాసితండా
- ఖమ్మంలో ప్రకాశ్‌నగర్ బ్రిడ్జిపై చిక్కుకున్న తొమ్మిది మంది
- వరద ఉధృతికి కరుణగిరి వద్ద కంపించిన మున్నేరు వంతెన
- ఖమ్మంలో ప్రకాశ్‌నగర్ వంతెన పైనుంచి వరద ప్రవాహం
- అశ్వాపురంలో ఇద్దరు గల్లంతు.. సమీపంలో మృతదేహాలు లభ్యం
- మహబూబాబాద్ 'ఆకేరు'లో కొట్టుకుపోయిన 'కారేపల్లి' కారు
- తండ్రి, కూతురు గల్లంతు.. కుమార్తె మృతదేహం లభ్యం
- కూసుమంచిలో గల్లంతైన దంపతుల కోసం డ్రోన్‌తో గాలింపు
- మాటలకందని విషాదం.. బాధితులకు అపారంగా ఆస్తి నష్టం


గల్లంతైన షరీఫ్‌ను రక్షించి తీసుకొస్తున్న మత్స్యకారులు, అధికారులు


రాకాసితండా వాసులను బయటకు తీసుకొస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది


ఖమ్మం మున్నేరు పరీవాహకంలో ఇళ్లలోకి చేరిన మురుగునీరు, మునిగిన ఆటో


అశ్వారావుపేట మండలంలో కొట్టుకుపోయిన పెదవాగు రింగ్‌బండ్


పాల్వంచ రూరల్: బండ్రిగొండ వద్ద సీతారామ కాలువకు పడిన గండి

## ముగ్గురు మంత్రులున్నా సహాయక చర్యలు శూన్యం..

### ప్రభుత్వ వైఫల్యంపై కేటీఆర్ ట్వీట్

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా వరద సహాయక చర్యలు శూన్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం వరదల్లో ప్రభుత్వ వైఫల్యంపై ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. వర్షం కారణంగా మున్నేరు లోతట్టు ప్రాంత ప్రజలు అనేకమంది నిరాశ్రయులయ్యారని, అనేక మంది వరదలోనే చిక్కుకున్నారని, పలువురు వరదలోనే ఉండి ఇళ్లపైకి బిక్కుబిక్కుమంటూ భయంతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా మంత్రుల్లో చలనం లేదని కేటీఆర్ విమర్శించారు.


KTR
@KTRBRS
Follow

Appalling attitude by the government in handling the flood situation across the state!

Situation in Khammam is even worse. There are three ministers from Khammam region but zero help to the people there

Tired of the apathy, public took to streets in Three town area of Khammam. They are demanding for basic assistance and help!

#RainHavocTelangana

Reply

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కురిసిన భీకర వర్షం జలప్రళయాన్ని తలపించింది. అల్పపీడనం వాయుగుండంగా మారి.. కుంభవృష్టిని కురిపించింది. దీంతో ఉమ్మడి జిల్లా అతలాకుతలమైంది. అత్యంత భారీ వర్షాల వల్ల శనివారం అర్ధరాత్రి నుంచి మొదలైన వరద.. రాత్రికి రాత్రే ఊళ్లను, కాలనీలను ముంచెత్తింది. వేకువజామునే వచ్చిన ఈ ఊహించని ప్రమాదంతో దిగ్భ్రాంతికి గురైన బాధిత ప్రజలు.. డాబాలు, ఎత్తయిన ప్రదేశాలు ఎక్కారు. కాపాడాలంటూ ఆర్తనాదాలు చేశారు. వాగులు, వంకలు, ఏర్లు, ప్రాజెక్టులు, నదులు ఉప్పొంగాయి. ఖమ్మంలో మున్నేరు మహోగ్రాన్ని మరిపించింది. పరీవాహక ప్రాంతాలన్నీ చిగురుటాకుల్లా వణికిపోయాయి. ఆయా ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. జనజీవనం స్తంభించింది. రహదారుల మీద ప్రమాదకర స్థాయిలో వరద ప్రవహించిన కారణంగా ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలను అధికారులు నిలుపుదల చేశారు. పాలేరు పొంగి ప్రధాన రహదారిపై ప్రవహించడంతో జిల్లా నుంచి సూర్యాపేట మీదుగా రాష్ట్ర రాజధానికి వెళ్లే వాహనాలన్నింటినీ నిలుపుదల చేశారు. కొన్నింటిని దారి మళ్లించారు. జిల్లా నుంచి హైదరాబాద్ మధ్య, ఖమ్మం–మధిర మధ్య ఆర్టీసీ సర్వీసులను అధికారులు రద్దు చేశారు. మిగిలిన రూట్లలో కూడా బస్సుల సంఖ్యను తగ్గించారు. దీంతో వేలాది మంది ప్రయాణికులు బస్టాండ్లలో పడిగాపులు కాశారు.

*–ఖమ్మం, నమస్తే తెలంగాణ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/ఖమ్మం/తిరుమలాయపాలెం/ కూసుమంచి, సెప్టెంబర్ 1*

పూర్తి కథనం 8వ పేజీలో..

రఘునాథపాలెం: కోయచలక–కోటపాడు ప్రధాన రోడ్డుకు పడిన గండి



ఖమ్మం: డివైడర్ల మధ్య నుంచి ప్రవహిస్తున్న వరద



పెనుబల్లి: నిండుకుండలా లంకాసాగర్ ప్రాజెక్టు



కూసుమంచి: ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు వరద




ప్రకాశ్‌నగర్ పైనుంచి మహోగ్రంగా ప్రవహిస్తున్న మున్నేరు, వృత్తంలో బ్రిడ్జిపై చిక్కుకున్న తొమ్మిదిమంది

ఉరకలేస్తున్న కిన్నెరసాని





టేకులపల్లి మండలంలో కొట్టుకుపోయిన రోడ్డు



కొణిజర్ల: తీగలబంజర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పగిడేరు





